# మనం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల,
నారాయణ పేట, వనపర్తి

గురువారం । 7 । మే । 2026 పేజీలు: 7






# గ్రామీణ విద్యార్థులకు రవాణా సౌలభ్యం

విద్యనే సమాజ అభివృద్ధికి దోహదపడుతుంది, ఎంపీ మల్లు రవి

చొరవతో విద్యార్థుల సంక్షేమానికి ప్రోత్సాహం,

కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,



నాగర్ కర్నూల్ మనం న్యూస్ మే 6)

బుధవారం నాగర్ కర్నూల్ ఐడిఓసి కార్యాలయ ఆవరణలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదివే కుమ్మెర, పెద్దాపూర్, గన్యాగుల, మంతటి, గగ్గలపల్లి, నార్లాపూర్, పాఠశాలల విద్యార్థులకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవతో, జిందాల్ స్టీల్ పవర్ సంస్థ సౌజన్యంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి పూర్తి చేసిన 130 మంది విద్యార్థులు, విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీని కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లతో కలిసి ఎంపీ డాక్టర్ మల్లు రవి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

2

## కొనుగోలు కేంద్రాల్లో

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

రాష్ట్ర క్రీడా సంస్థ చైర్మన్ కొత్తకాపు శివసేన రెడ్డి



6

## వరికి ప్రత్యామ్నాయంగా పామాయిల్, పప్పు పంటలు

# రైతులకు లాభాదాయకం



రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నా రెడ్డి

సాయిల్ హెల్త్ కార్డులు, ఎఫ్పీవో సభ్యత్వం తప్పనిసరి

కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనలు



2

# గ్రామీణ విద్యార్థులకు రవాణా సౌలభ్యం

**విద్యనే సమాజ అభివృద్ధికి దోహదపడుతుంది, ఎంపీ మల్లు రవి**

**చొరవతో విద్యార్థుల సంక్షేమానికి ప్రోత్సాహం, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,**

నాగర్ కర్నూల్ మనం న్యూస్ మే 6) : బుధవారం నాగర్ కర్నూల్ ఐడిఓసి కార్యాలయ ఆవరణలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదివే కుమ్మెర, పెద్దాపూర్, గన్యాగుల, మంతటి, గగ్గలపల్లి, నార్లాపూర్, పాఠశాలల విద్యార్థులకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవతో, జిందాల్ స్టీల్ పవర్ సంస్థ సౌజన్యంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి పూర్తి చేసిన 130 మంది విద్యార్థులు, విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీని కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లతో కలిసి ఎంపీ డాక్టర్ మల్లు రవి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ముందుగా కొమ్మెర గ్రామ విద్యార్థులు 48 మంది విద్యార్థులకు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కలిసి విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ,. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు విద్యను కొనసాగించడంలో ఎదుర్కొనే ప్రధాన సమస్యలలో ఒకటి రవాణా సౌకర్యం అని తెలిపారు.

ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, సైకిళ్లు అందించడం ద్వారా విద్యార్థులు పాఠశాలకు సమయానికి హాజరు కావడంతో పాటు, వారి విద్యపై ఆసక్తి మరింత పెరుగుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందని అందుకు కృషి చేసిన విద్యార్థులకు అధికారులకు ఆయన అభినందించారు.

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వచ్చే విద్యా సంవత్సరం నుంచి అంగన్వాడి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం సైతం అందించేందుకు కసరతులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.





జిందాల్ స్టీల్ పవర్ సంస్థ సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా సమాజానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎంపీ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సంస్థ ఇలాంటి కార్యక్రమాలను విస్తరించాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటితో పాటు ప్రైవేట్ సంస్థల సహకారం ఉంటే విద్యా రంగం మరింత బలపడుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ,. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సైకిళ్లు అందడం వల్ల విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు, చదువులో మంచి ఫలితాలు సాధించే అవకాశాలు ఎక్కువవుతాయని, విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని ప్రతిరోజు పాఠశాలకు హాజరుకావాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.



నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ..., మొట్టమొదటిగా నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని విద్యార్థులకు అందజేయడం చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన ఎంపీకి సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 8, 9 ,10,వ తరగతి విద్యార్థులకు షూ అందజేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేయాలని ఎంపీ ని కోరగా, అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ సిఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు అవసరమైన షూను అందజేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎంపీ తెలిపారు.

సైకిళ్ల ద్వారా విద్యార్థులు సులభంగా పాఠశాలకు వెళ్లగలరని, తద్వారా వారి చదువు అంతరాయం లేకుండా కొనసాగుతుందని గ్రామీణ విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించే దిశగా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సహాయం అందించిన ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిందాల్ స్టీల్ పవర్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సైకిళ్లు తమ చదువుకు ఎంతో ఉపయోగపడతాయని, ఇకపై మరింత కృషి చేసి మంచి ఫలితాలు సాధిస్తామని విద్యార్థులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య, జింగల్ సంస్థ ప్రతినిధి రెడ్డి నాయక్ ,జిల్లా విద్యాశాఖ అధికారులు షర్ఫుద్దీన్, వెంకటేశ్వర్లు శెట్టి , పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## వరికి ప్రత్యామ్నాయంగా పామాయిల్, పప్పు పంటలు -

# రైతులకు లాభాదాయకం

**రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నా రెడ్డి సాయిల్ హెల్త్ కార్డులు, ఎఫ్పీవో సభ్యత్వం తప్పనిసరి - కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనలు**

వనపర్తి, మే 6 మనం న్యూస్ : భారతదేశంలో అధిక డిమాండ్ ఉన్న వాణిజ్య పంటలను సాగు చేసి రైతులు ఎక్కువ లాభాలు పొందాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నా రెడ్డి సూచించారు. వరి పంటకు బదులుగా పామాయిల్, పప్పు గింజలు, కూరగాయల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పంటల మార్పిడి పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు ప్రణాళిక సంఘం ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.





ఈ సందర్భంగా డాక్టర్ చిన్నా రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఆయిల్ గింజలు, పప్పుదినుసుల ఉత్పత్తి తక్కువగా ఉండటంతో విదేశాల నుండి దిగుమతులు పెరుగుతున్నాయని, దీనివల్ల దేశ విదేశీ మారక నిల్వలు బయటకు వెళ్తున్నాయని పేర్కొన్నారు. అందుకే దేశంలోనే ఆయిల్ గింజల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నూనె గింజల్లో అత్యధికంగా ఆయిల్ దిగుబడి ఇచ్చే పంట పామాయిల్ అని, ఇది అత్యంత లాభసాటి పంటగా నిలుస్తుందని తెలిపారు. రైతులు వరి సాగును తగ్గించి పామాయిల్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని సూచించారు. తన 90 ఎకరాల్లో 75 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నట్లు వెల్లడించారు. పామాయిల్ సాగుకు ప్రభుత్వం మొక్కలపై సబ్సిడీతో పాటు ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్, గుంతల తవ్వకం, మొదటి నాలుగు సంవత్సరాల పాటు అంతర్ పంటలకు సబ్సిడీలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ పంట ద్వారా రైతులు సుమారు 30 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు.



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రైతుల భూముల సారాన్ని కాపాడుతూ ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రతి రైతు సాయిల్ హెల్త్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని, రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్పీవో)లో సభ్యత్వం పొందాలని సూచించారు.

అలాగే కిసాన్ క్రెడిట్ కార్డు పొందడం, సహకార సంఘాల్లో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధి పొందవచ్చన్నారు. పామాయిల్ సాగు చేయాలనుకునే రైతులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి ఇప్పటికే సాగు చేస్తున్న రైతుల పొలాలకు తీసుకెళ్లి అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, ప్రత్యేక నోడల్ అధికారి ప్రసాద్ రావు, మాజీ జాయింట్ డైరెక్టర్ కృపాకర్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి విజయ్ భాస్కర్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్‌లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహణ

**స్వల్ప దీర్ఘకాలిక రుణాలపై అవగాహన**

**రైతు ఉత్పత్తి దారుల సంస్థ బలోపేతానికి కృషి**



ఉప్పునుంతల, మే 6 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 90 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మూడో రోజు బుధవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం కార్యాలయంలో పాలక మండలి చైర్మన్ మడ్డు నరేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, రైతులకు అందుబాటులో ఉన్న స్వల్ప మరియు దీర్ఘకాలిక రుణ పథకాలపై అవగాహన కల్పించడం, రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు మరియు బలోపేతంపై చర్చించారు. అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలపై సమగ్రంగా చర్చించి, వాటిని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పూర్తి స్థాయిలో పొందేందుకు సహకార సంఘాలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ షేక్ మహమ్మద్, సంఘ సీఈఓ కొత్త రవీందర్ రావు, కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాల్వ గోవర్ధన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిప్పర్తి జగన్మోహన్ రెడ్డి, ఉప్పరిపల్లి మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి, గోవర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు. రైతులు మరియు సింగిల్ విండో కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి, తక్షణ పరిష్కారాలకు దారి తీసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా నేడు గురువయ్య గౌడ్ బాధ్యతలు

**– నూతన పాలకవర్గం చేపట్టే వరకు పాలకవర్గం కొనసాగింపు**

చారకొండ,మే06(మనం న్యూస్): నేడు గురువారం 07 చారకొండ సింగిల్ విండో చైర్మన్ గా జెల్ల గురువయ్య గౌడ్ తిరిగి బాధ్యతలు చేపట్టనున్నారు.చారకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్గా జెల్ల గురువయ్య గౌడ్ మరోసారి బాధ్యతలు స్వీకరించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలకవర్గాల ఎంపిక చేపట్టే వరకు పాత పాలకవర్గాలనే కొనసాగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో గురువారం ఉదయం 10 గంటలకు చారకొండ సింగిల్ విండో కార్యాలయంలో ఆయన చైర్మన్గా తిరిగి బాధ్యతలు చేపడుతున్నట్లు పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గురువయ్య గౌడ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి,సహకార వ్యవస్థ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.గత కాలపరిమితిలో రైతుల భాగస్వామ్యంతో ప్యాక్స్ చేసిన అభివృద్ధిని కొనసాగిస్తూ,ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి పాలకవర్గ సభ్యులందరి సహకారంతో ముందుకెళ్తామని పేర్కొన్నారు.బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మండల పరిధిలోని రైతులు,మండల ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,యువజన సంఘాల నేతలు,వ్యాపారులుచిరు వ్యాపారాలు,రైతులు, మహిళలు హాజరు కావాలని పత్రికా ప్రకటనలో తెలిపారు.



## సింగిల్ విండో పర్సన్ ఇన్‌ఛార్జ్‌గా మడ్డు నరేందర్ రెడ్డి నియామకం

**– ఈ సభ్యత్వ నమోదు, రుణ పథకాలపై చర్చలు**



ఉప్పునుంతల మే 6 మనం న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ పర్సన్ ఇంచార్జిగా సీనియర్ డైరెక్టర్ మడ్డు నరేందర్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు సింగిల్ విండో సీఈవో రవీందర్రావు తెలిపారు 2020 ఫిబ్రవరిలో ఏర్పడిన పాలకవర్గంలో ఆనాటి చైర్మన్ సత్తు భూపాల్ రావు రాజీనామా చేయడం పాలకవర్గంలో ఉపాధ్యక్షులు లేకపోవడంతో గత కొన్ని నెలలుగా సంఘ చైర్మన్ పదవి ఖాళీగా ఉంది పాలనాపరమైన అడ్డంకులను అధిగమించేందుకు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తుదుపరి పాలక మండలి ఏర్పాటు అయ్యే వరకు సంఘ పాలన కొనసాగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం కార్యవర్గంలో మొత్తం 9 మంది సభ్యులు కొనసాగుతుండగా, వారిలో సీనియర్ సభ్యుడైన శ్రీ మద్దు నరేందర్ రెడ్డిని ప్రభుత్వం పర్సన్ ఇన్చార్జిగా నియమించింది.ఇక 90 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడవ రోజు వివిధ అభివృద్ధి అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు, స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక రుణ పథకాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.

పర్సన్ ఇన్చార్జ్ మడ్డు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక గ్రామ సర్పంచ్ శ్రీ చింతగాళ్ల శ్రీనివాసులు, సీనియర్ ఇన్స్పెక్టర్ షేక్ మహమ్మద్ హాజరయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులు, సంఘ సీఈఓ, గ్రామ పెద్దలు, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు వేగవంతం చేయడం, రైతులకు అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలపై అవగాహన కల్పించడం, కేంద్ర పథకాల ప్రయోజనాలను గ్రామ స్థాయికి చేర్చడం వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. సమావేశం సమగ్రంగా సాగి, సంఘ అభివృద్ధికి దోహదపడే కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నేడు మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సర్పంచ్ చింతగాళ శ్రీనివాసులు**



ఉప్పునుంతల, మే 6 (మనం న్యూస్): నేడు మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించనున్నట్లు సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు తెలిపారు వరి ధాన్యం చేతికొచ్చే సమయంలో రైతుల ఆందోళన చెందకుండా వారికి మేలు చేకూర్చే దిశగా నాగర్కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు గ్రామ సర్పంచ్ చింత గాళ్ల శ్రీనివాసులు తెలిపారు.

స్థానికంగా రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం విక్రయ సమస్యలను పరిష్కరించేందుకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. సింగిల్ విండో పర్సన్ ఇంచార్జ్ మడ్డు నరేందర్ రెడ్డి సహకారంతో, సంఘ సీఈఓ కొత్త రవీందర్ రావు సౌజన్యంతో కట్లబండ సమీపంలో ఉన్న గోదాం వద్ద ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునే అవకాశం లభిస్తుందని, మధ్యవర్తుల సమస్యలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రాకతో ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. రైతులు, సహకార సంఘం సభ్యులు, పాలక మండలి డైరెక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ చింత గాళ్ల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

గ్రామస్థుల్లో ఈ కార్యక్రమంపై ఆసక్తి నెలకొనగా, పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.



## రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదు

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**

**మొక్కజొన్న దిగుమతి కేంద్రం పరిశీలన...**

కల్వకుర్తి మే06(మనం న్యూస్): మొక్కజొన్న దిగుమతి కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేసే సహించేది లేదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని జిన్నింగ్ మిల్లు వద్ద ఏర్పాటు చేసిన మొక్కజొన్న దిగుమతి కేంద్రంలో రైతులు ఇబ్బందులు పడుతున్నా విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం నేరుగా జిన్నింగ్ మిల్లు వద్దకు వెళ్లి మొక్కజొన్న నిల్వల గోదాంలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రైతులకు ఇబ్బందులు లేకుండా మొక్కజొన్నను కొనుగోలు చేయాలని ఫోన్లో జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,నాయకులు సురేందర్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి,హరిశ్వర్ రెడ్డి,రైతులు తదితరులు ఉన్నారు.



## కోర్టు ఆదేశాలతో బాధ్యతలు చేపట్టిన పిఏసిఎస్ పాలకవర్గం

కల్వకుర్తి మే06(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గం గడువు ముగియడంతో అధికారులు బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కొత్త పాలకవర్గం ఎన్నిక జరిగే వరకు పాత పాలకవర్గం కొనసాగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆదేశాలు జారీ కావడంతో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పాత పాలకవర్గం సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి ప్రాథమిక సహకార సంఘం సీఈఓ వెంకట్ రెడ్డి, కల్వకుర్తి పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తలసాని జనార్దన్ రెడ్డి,వైస్ చైర్మన్ శ్యాంసుందర్,లతో కమిటీ సభ్యులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పిఏసిఎస్ పాలకవర్గం సభ్యులు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణీ

- చంద్రాయిన్ పల్లి లో



చారకొండ,మే06(మనం న్యూస్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చంద్రాయిన్ పల్లి లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు బుధవారం పని ప్రదేశంలో ఓఆర్ఎస్,మందులను ఆశావర్కర్ చిలికేశ్వరం లోకమ్మ పంపిణీ చేయడం జరిగింది.ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఓ,ఆర్,ఎస్ పాకెట్స్ వాడటం వలన ఉపశయం కలుగుతుందని తెలిపారు.వేసవి సందర్భంగా మంచినీరు ఎక్కువగా తాగాలని అదేవిధంగా మజ్జిగ లాంటివి తీసుకోవాలి సూచించారు. కూలీలు ఎండకు పని చేయకుండా ఉదయం పూట పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# చెమట చుక్కకు వందనం.. కొత్త విజ్ఞానానికి అభివందనం

**మార్కెటింగ్ శాఖ అధికారిని జెడి పద్మ హర్ష. విజ్ఞానానికి వారధి.. మన అన్నదాతే సారథి వ్యవసాయ అధికారిని దీప్తి.**



ఊరుకొండ మే 6 (మనం న్యూస్): స్థానిక మండల పరిధిలోని బుధవారం బొమ్మరాజు పల్లి గ్రామం రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా రైతు వారోత్సవాలకు ప్రత్యేక ఆహ్వానితుల పాల్గొన్న మార్కెటింగ్ జెడి స్పెషల్ ఆఫీసర్ పద్మ హర్ష. ఈ సందర్భంగా వ్యాఖ్యానిస్తూ, వ్యవసాయ ఉత్పత్తులపై రైతులకు అవగాహన అవగాహన కల్పిస్తూ,రైతు మంగిట్లో..శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ద్వారా రైతులకు మరింత చేరువ అవ్వడానికి,ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం రైతుల పాలిట ఒక వరంగల్ చెప్పవచ్చని, జై జవాన్..జై కిసాన్..జై విజ్ఞాన్.. దేశానికి రక్షణ ఇచ్చేవాడు సరిహద్దుల్లో ఉంటే, దేశానికి ప్రాణం పోసే రైతు పొలంలో ఉంటున్నాడు.తెల్ల చుక్కలు వేసుకునే ప్రయోగశాలలో పరిశోధనలు చేసేవారు ఒక రకమైన శాస్త్రవేత్తలు అయితే, మురికి పట్టిన బట్టలతో ముళ్ళ కంచల మధ్య ముత్యాల లాంటి పంటలు పండించే రైతు అసలైన శాస్త్రవేత్త అని కొనియాడారు.శాస్త్రవేత్తలు మట్టిని పరీక్షిస్తారు.రైతులేము ఆ మట్టితోనే భాషిస్తారు.ఏ నేలకు ఏ విత్తనం వేయాలో,ఏ కాలంలో ఏ పంటను కాయాలో రైతుకు ఉన్నంత అవగాహన మరి ఎవరికీ ఉండదు.శాస్త్రవేత్తల దగ్గర పుస్తకాల్లో జ్ఞానం ఉంటే, మన రైతు దగ్గర ఏళ్ల తరబడి సంపాదించిన అనుభవం అపూర్వకంగా ఉంది.ఈ రెండు కలిస్తేనే దేశానికి లభిస్తుంది పుష్కలమైన ధాన్యం అంటూ,రైతుకు పొలమే ఒక పెద్ద ల్యాబురేటరీ.నాగలి ఆయన వాడుకునే ఇంస్ట్రుమెంటరీ.పంటను కాపాడుకోవడం ఒక పెద్ద యుద్ధం శాస్త్రవేత్తలు కనిపెట్టిన కొత్త రకాలను,తమ చెమట చుక్కలతో తడిపి బంగారు పంటలుగా మార్చే ప్రతి రైతు ఒక అద్భుతమైన ఆవిష్కర్త అని,అందుకే రైతుల పాలిట శాస్త్రవేత్తలు ఆలోచనలకు ప్రతి రూపం. రైతు పండించే పంట ప్రతాపం అంటూ కీర్తికరించారు.ఇప్పటి రైతు పాతకాలం రైతు కాదు,టెక్నాలజీని వాడడంలో మేటి విశ్లేషకుడు.డ్రోన్లతో మందులు చల్లడం ఫోన్లతో నీటి మోటర్లు కట్టడం,మార్కెట్ ధరలను వేగంగా నేరుగా కనుక్కోవడం.ఇవన్నీ రైతులని ఆధునిక శాస్త్రవేత్తలకు నిలువృద్ధంగా మారుతున్నాయని,రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రావడం అంటే,ఆధునిక విజ్ఞానం అన్నదాత పాదాల చెంతకు రావడమే.ఈ సందర్భంలో స్థానిక వ్యవసాయ అధికారిని దీప్తి సంభాషిస్తూ,ఎండనక వాననక కష్టపడే కార్మిక శక్తి మన రైతు అని,లోకమంతా ఆకలి తీర్చడానికి తాను ఆకలితో అలమట్టించే త్యాగమూర్తి అని,కొత్త పద్ధతులను అంది పుచ్చుకునే మన రైతు మీద సంపత్తి రైతు సొంతం.శాస్త్రవేత్తల పరిశోధనలకు సార్ధకత,రైతు చేతికి అందె పంటతోనే దక్కుతుంది అంటూ,అందుకే అపర భగీరథుడైన మన అన్నదాతకు కోటి శతకోటి అభివందనాలు అంటూ కొనియాడారు.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది.విజ్ఞానం తోడైతేనే వ్యవసాయం



పండుగ అవుతుందని,శాస్త్రవేత్తల తెలివితేటలు,రైతుల కష్టార్జితం తోడైతే దేశం ప్రగతి పథంలో ముందుకు దూసుకుపోతుందని,రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ఉండటం అనేది మన వ్యవసాయ రంగం సాధించిన గొప్ప విజయం అని సంభాషించారు.ఈ కార్యక్రమంలో బొమ్మరాజు పల్లి రైతు వేదిక సమీప గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్లు,వార్డు మెంబర్లు,వెటర్నరీ డా రాజేష్,ప్రొఫెసర్ విజయలక్ష్మి,

పల్లవి,ఏఈవో ఆంజనేయులు, మార్కెటింగ్ సెక్రెటరీ రవికుమార్,టిజిబి బ్యాంకు మేనేజర్ తిరుపతిరెడ్డి,రైతులకు బ్యాంకు పిఎఫ్ ముచ్చర్లపల్లి చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, పిఏసిఎస్ ఊరుకొండ అభిషేక్,ఏఈఓ అరుణమ్మ,గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.




# పల్లెకు పండగ.. ఉపాధి బాట



ఊరుకొండ మే 6 (మనం న్యూస్).: ఊరుకొండ మండల పరిధిలో బుధవారం నర్సంపల్లి జగబోయినపల్లి గ్రామాలలో జోరుగా కొనసాగుతున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ జీవిత గ్రామీణ ఉపాధి హామీ పథకం.మట్టిలో మాణిక్యాలైన పల్లె కూలీలకు,చేతికి పని కల్పించే వరప్రదాయని మన ఉపాధి హామీ పథకం.వలసలను ఆపి పల్లెల్లోనే పనులను కల్పిస్తూ,మట్టితో కొత్త ఆశలను సృష్టిస్తున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగా జీవి కమిషన్ గ్రామీణ ఉపాధి హామీ పథకం.పేదల జీవన ప్రమాణ స్థాయిని పెంపొందించే విధంగా,పేద ప్రజల యొక్క ఆత్మ గౌరవ ప్రతీకగా ఉపయోగపడుతుందని,గ్రామాల కూలీలు అభినందిస్తున్నారు. చెరువుల పూడిక తీత,కాలువలో బాగు,ఊరంతా సిసి రోడ్లు,మిట్ట భూముల్లో చదును పనులు,పిచ్చి మొక్కల తొలగింపు,ఇలా రకరకాల పనులతో పల్లెలు కళకళలాడుతున్నాయని అనడంలో అతి యోశక్తి లేదు.వేసవిలో కూడా పనులకు డోకాలు లేకుండా ప్రభుత్వం ఉపాధిని కల్పిస్తుంది. ఈ పథకంలో మహిళలకు పురుషులకు సమాన వేతనం అందిస్తూ,ఫీల్ అసిస్టెంట్ లో మాస్టర్ రూల్స్ నిర్వహిస్తూ పారదర్శనంగా పనులు చేస్తున్నారు.గతంలో వేసవి వచ్చిందంటే పట్నం మాట పట్టేవారు.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు,ఉపాధి హామీ వల్ల సొంత ఊర్లోనే సొంత మట్టిలో కష్టపడే వేతనం పొందుతున్నారు.ఉపాధి హామీ పథకం పని మాత్రమే కాదు, పేదలకు ఆర్థిక సమస్యలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న గొప్ప పథకం అంటూ గ్రామాల ప్రజలు కీర్తిస్తున్నారు.పల్లెల్లో మౌలిక సదుపాయాలను పెంచుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వికసిద్భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ బలోపేతం చేస్తున్నాయి.





# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు వారోత్సవం

**పంట మార్పిడితో అధిక లాభాలు**
**మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్**
**సహకార సంఘాలు మరియు ఎఫ్ పి ఓ ద్వారా రైతులకు సేవలు**
**పిఎసిఎస్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి బాలరాజు చారి**



కొత్తకోట మే 6 (మనం న్యూస్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు వారోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ మరియు మున్సిపల్ చైర్మన్ పోతలపల్లి అరుణ శ్రీనివాస్ హాజరయ్యారు ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం ద్వారా రైతులకు ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యేను, రాష్ట్ర ముఖ్యమంత్రిని నేరుగా కలుసుకొని వారి కష్టసుఖాలు చెప్పుకోవచ్చు అని పేర్కొన్నారు. రైతులు మూస పద్ధతికి స్వస్తి పలికి పంట మార్పిడి చేసి లాభదాయకమైన పంటలు పండించాలని అప్పుడే రైతులు అధిక దిగుబడులను సాధించి మంచి లాభాలు ఫలితాలు అందుతాయని పేర్కొన్నారు. రైతులకు వెన్నంటే ఉంటూ కష్ట నష్టాల్లో రైతులకు ఈ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది అని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతుల పక్షపాతి రైతుల కష్టాలు



చూసిన ముఖ్యమంత్రి మన జిల్లా మన ప్రాంతం ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి రైతుల మేలు కోసం నిరంతరం శ్రమిస్తూ అహర్నిశలు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు, మంత్రులకు స్వేచ్ఛ ఉండేది కాదని.. ముఖ్యమంత్రిని కలిసే అవకాశం ఉండేది కాదని రైతులను ఉద్దేశించి మాట్లాడారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో బాలరాజు చారి మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ సహకార సంఘం అండగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఎఫ్ పి ఓ మరియు సహకార సంఘం ద్వారా రైతులకు సేవలు అందిస్తుందని తెలిపారు. రైతులు పంట ఉత్పత్తి ఖర్చులు తగ్గించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సహకారం బ్యాంకు మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ , డి సి ఓ, మదనాపురం మండలం రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు హనుమాన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, రైతులు మోహన్ రెడ్డి, గంగు బాల్ రెడ్డి, కృష్ణ గౌడ్ వివిధ గ్రామాల రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# పేదల పొయ్యి మండలా వద్దా ఆకలితో వారి కడుపులు మాడాల...?

**ప్రజలకు ఎల్పిజి గ్యాస్, పెట్రోలు,డీజిల్ కొరత నివారించాలి.**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలనరసింహ**



కొల్లాపూర్ మే 06 (మనం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తాలో బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నా ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు నిత్యం అవసరమయ్యే వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ఈ భారత దేశంలో అధికంగా కొరత ఉన్నది ఈ కొరతను ఈ ప్రభుత్వం నివారించాలి, కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ ధరను అధికంగా పెంచడం జరిగింది దీనివల్ల సామాన్య ప్రజలు హోటల్ లో భోజనం గాని టిఫిన్ గానీ చేయడానికి వెళితే హోటల్ యజమానులు గ్యాస్ ధర పెరగడంతో అదనపు భారాన్ని మోపుతూ ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా దేశంలో పెట్రోల్ డీజిల్ అధిక కొరత ఉండడం చేత ఏ పెట్రోల్ బంకుకు వెళ్లిన నో స్టాక్ బోర్డులు కనిపించడం జరుగుతుంది. దీనివల్ల అధికంగా రైతులు ఇబ్బంది పడడం జరుగుతుంది. రైతులు ఆరుకాలం పండించిన పంటను కోసుకోవడానికి హార్వెస్టర్లు అవసరమవుతున్నందువలన డీజిల్ కొరత వల్ల సకాలంలో రైతులు పండించినటువంటి పంటను కోసుకోలేకపోతున్నా రు. ఒక పక్కు వాతావరణం మార్పు వల్ల రైతుల పండించిన పంటలు అధికంగా నష్టపోవడం జరుగుతుంది. మరో విధంగా డీజిల్ కొరత వల్ల రైతులు పండించిన పంటను సకాలంలో కోసుకోలేకపోతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉపయోగపడే

వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరతను త్వరలోనే పరిష్కరించాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.

అదేవిధంగా ప్రపంచంలో యుద్ధ వాతావరణం సృష్టించేటటువంటి అమెరికా దేశం ఏ విధంగా చెప్తే ఆ విధంగా అవలంబించే విధంగా భారత దేశ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ప్రజలకు ఉపయోగపడే వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్, ముడి చమురు పదార్థాలను మీరు ఆ దేశంతో కొనుగోలు చేయకూడదు నేను చెప్పిన దేశంలోనే కొనుగోలు చేయాలనే విధంగా అమెరికా చెబితే భారతదేశం ఆ విధంగా అవలంబించడం జరుగుతుంది. ఆ విధంగా చేయడం వల్ల అధిక ధరలు పెరిగి సామాన్య ప్రజల పైన అధిక బారాలు మోపడం జరుగుతుంది. భారత ప్రభుత్వం ఇప్పటివరకు జరుగుతున్నటువంటి యుద్ధాల పైన నోరు మెదపడం లేదు ఎందుకు నోరు విప్పడం లేదో ఈ భారత ప్రభుత్వం ఈ ప్రజానీకానికి సమాధానం చెప్పాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, నగర్ కర్నూల్ జిల్లా సమితి సభ్యుడు గుర్రం కురుమయ్య, పెంట్లవెల్లి మండల సహాయ కార్యదర్శి నిరంజన్, కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్, కొల్లాపూర్ మండల నాయకులు జంగం శివుడు, చాపల శేఖర్, రమణ, నారాయణ, తిరుపతయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక సహకార సంఘాలతో రైతులకు ఎన్నో లాభాలు

**ప్రాథమిక సహకార సంఘాల జేడీ పద్మజ...**

కల్వకుర్తి మే06(మనం న్యూస్):ప్రాథమిక సహకార సంఘాలతో రైతులకు ఎన్నో లాభాలు చేకూరుతాయని ప్రాథమిక సహకార సంఘాల జేడీ పద్మజ పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయం చైర్మెన్ తలసాని జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘాల జేడీ పద్మజ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రాథమిక సహకార సంఘాలను వినియోగించుకోవాలని అన్నారు.అదేవిధంగా రైతులకు మార్కెటింగ్ సేవలతో పాటు ప్రాథమిక సంఘాల ద్వారా కలిగే ఆదాయ లాభాలను వివరించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా డిసిఓ రఘునాథ్, కల్వకుర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్,డైరెక్టర్ వెంకటయ్య,ఎడిఎ ఇంచార్జ్ మంజుల,డీసీసీబీ మేనేజర్ గోపాల్,సహకార శాఖ అధికారులు శ్రీనివాస్, ముక్తదీర్,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# జేపల్లిలో విద్యుత్ సమస్యలకు ముందస్తు చర్యలు

**- సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్**



చారకొండ,మే06(మనం న్యూస్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, వేసవికాలం రాబోయే గాలివర్షాలను దృష్టిలో ఉంచుకొని బుధవారం జేపల్లి గ్రామ పంచాయతీలో విద్యుత్ అంతరాయం లేకుండా సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్ సమక్షంలో విద్యుత్ సిబ్బందితో ముఖ్యమైన చర్యలు చేపట్టడం జరిగింది.10కె.వి ట్రాన్స్ఫార్మర్ను, 25కె.వి గా అప్గ్రేడ్ చేయడం,అదేవిధంగా పోచమ్మ గుడికి కొత్తగా విద్యుత్ తీగలు వేయించడం జరిగిందని,గ్రామాలలో తమ ఇంటి సర్వీస్ తీగలు వేలాడకుండా స్తంభానికి బిగించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వంకేశ్వరం మధు,మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,గ్రామస్తులు శ్రీనివాస్ రావు,వీరారెడ్డి,యాదిరెడ్డి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**రాష్ట్ర క్రీడా సంస్థ చైర్మన్ కొత్తకాపు శివసేన రెడ్డి**



వనపర్తి, మే 6(మనం న్యూస్ ) : వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా డీసీసీ చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అధికారులకు సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.



బుధవారం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, కొనుగోలు కేంద్రాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో తగిన సౌకర్యాలు లేకపోవడం, దళారులు తరువు పేరిట మోసాలకు పాల్పడుతున్నారని రైతులు విన్నవించగా, వెంటనే స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభితో ఫోన్లో మాట్లాడి సమస్యలను వివరించారు.

ఐకెపి, మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. త్రాగునీరు, టెంట్లు, తేమ శాతం కొలిచే పరికరాలు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తోందని, అధికారులు కూడా అదే భావనతో బాధ్యతగా వ్యవహరించాలని ఆయన అన్నారు. చిన్నచిన్న లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉపసర్పంచ్ పోల్లికమ్మ, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## వంటగ్యాస్ ధరల పెరుగుదలపై సిపిఐ ఆందోళన

- ధరలు తగ్గించాలని డిమాండ్
- ఎమ్మార్వో ఇబ్రాహీం కు వినతి పత్రం అందజేత

కల్వకుర్తి రూరల్,మే 06 (మనం న్యూస్): కల్వకుర్తి పట్టణంలో వంటగ్యాస్ మరియు నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ముందుచూపు లేకపోవడం వల్ల దేశంలో వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు భారీగా పెరిగాయని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రూ.450 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం రూ.900కు పెరగడం ప్రజలపై తీవ్రమైన భారం మోపుతోందని అన్నారు.కమర్షియల్ సిలిండర్ ధరలు మరింతగా పెరిగి చిన్న వ్యాపారులకు, హోటల్ యజమానులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలిపారు. వెంటనే వంటగ్యాస్ ధరలను తగ్గించడంతో పాటు, పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ ఆందోళన అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల ఎమ్మార్వో ఇబ్రహీం కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు గంజి శివుడు, శివరాం, వానరాశి శివ తదితరులు పాల్గొన్నారు.





## నాగపూర్లో వివాహ వేడుకలకు శివసేన రెడ్డి హాజరు

రేవల్లి, మే 06 మనం న్యూస్ : రేవల్లీ మండలం నాగపూర్ గ్రామంలో వేణుగోపాల్ యాదవ్ తమ్ముడి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి డీసీసీ అధ్యక్షుడు కే. శివసేన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా నాగపూర్ సర్పంచ్ అంజలి శ్రీశైలం, మాజీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కే. బంగారు శ్రీనివాస్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సుల్తాన్ అలీ, కేశవులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, లింగం తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మోదీ సభకు వనపర్తి నుంచి భారీగా తరలిరావాలి

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య పిలుపు**



వనపర్తి, మే 6 మనం న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ అధ్యక్షతన జన సమీకరణ, సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్కా కొమరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి భాగస్వామిగా రూ. 8 వేల కోట్ల వ్యయంతో నిర్మించిన పలు ప్రాజెక్టులను ప్రజలకు అంకితం చేయడానికి ప్రధాని రాష్ట్రానికి రానున్నారని తెలిపారు. వనపర్తి జిల్లా నుంచి ప్రతి బూత్ కేంద్రం నుంచి బూత్ కమిటీ సభ్యులు, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు, మోదీ అభిమానులు, ప్రజాసంఘాల ప్రతినిధులు భారీ ఎత్తున సభకు తరలిరావాలని కోరారు.

మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మోదీ రాష్ట్రానికి రావడం ప్రాధాన్యత కలిగిన విషయమని చెప్పారు. పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని స్థాపించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పేర్లు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.



సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణీత, జిల్లా ఇన్చార్జి బొక్క బాలరెడ్డి, నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆర్. లోకనాథ్ రెడ్డి, ఆర్. పురుషోత్తం రెడ్డి, కేతూరి బుడ్డన్న, పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన, కౌన్సిలర్ విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

కల్వకుర్తి రూరల్,06 (మనం న్యూస్): కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన బంగారమ్మ అనారోగ్యంతో మరణించగా, ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ముందుకొచ్చింది.ఈ విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తక్షణమే స్పందించి, మృతురాలి కుటుంబానికి రూ.3 వేల అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అనుచరులు దారమోని గణేష్, గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ ఐల శేఖర్ గౌడ్, బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు నాగరాజు, చిటికల నరసింహ, కొంగండ శ్రీను, మల్లేష్, పరమేష్, నాగయ్య, పరుశురాం, పర్వతాలు, నెంబర్ వెంకటయ్య, వి.అంజి తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థుల ప్రతిభకు కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రశంసలు

గోపాల్పేట్, మే 6 మనం న్యూస్ : గోపాల్పేట్ మండల కాంప్లెక్స్ ఆవరణలో బుధవారం నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందించారు. కరాటే మాస్టర్, బెల్ట్ ఎగ్జామినర్ రాగిరి సురేందర్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించగా, గోపాల్పేట్, బుద్ధారం ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

విద్యార్థులు కర్రసాము, నంచాకు, జిమ్నాస్టిక్స్, కరాటే విన్యాసాలతో ఆకట్టుకున్నారు. మొత్తం సుమారు 30 మంది పాల్గొనగా, 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై వివిధ బెల్టు సాధించారు.

ఎల్లో బెల్ట్లో జయవర్ధన్, జమీర్, భరత్; ఆరెంజ్ బెల్ట్లో బాలాజీ; గ్రీన్ బెల్ట్లో తేజవర్ధన్; బ్లూ బెల్ట్లో ఉమేష్, జోషిక్ రామ్, భవిష్, సౌమ్య శ్రీ, బి.కార్తీక్, ఠాగూర్, వరుణ్, జయభారతి, సుశాంత్; పర్పుల్ బెల్ట్లో చైత్ర, శ్రావ్య, వరుణ్; బ్రౌన్ బెల్ట్లో ఎం.మనోజ్, టి.హర్షిత్, ఎం.కార్తీక్, భవిష్య, విగ్నేష్, ప్రణీత్, జయకృష్ణ, వెన్నెల బెల్టు, సర్టిఫికెట్లు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో, వ్యవసాయ శాఖ అధికారులు నాగరాజు, ఏవో మేడం, కరాటే మాస్టర్లు జె.నిఖిల్ యాదవ్, డి.రాజు, చంద్రశేఖర్, పవన్ కుమార్ యాదవ్, జస్వంత్, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు. వివరాలను కరాటే మాస్టర్ రాగిరి సురేందర్ తెలిపారు.



# రాజీ పడదగిన కేసులకు లోక్ అదాలత్ ఉత్తమ వేదిక

## జూన్ 20 వరకు జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాలు

వనపర్తి, మే 6 (మనం న్యూస్ ): జిల్లాలో రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కళార్చన సూచించారు.

ప్రజలకు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో న్యాయం అందించడమే లక్ష్యంగా జూన్ 20 వరకు జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బుధవారం వనపర్తి జిల్లా కోర్టులో పోలీసు అధికారులు, కోర్టు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వివాదాలు పెంచుకుంటే దీర్ఘకాలం కొనసాగుతాయని, పరస్పర అవగాహనతో రాజీకి వస్తే వెంటనే పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా అవుతాయని అన్నారు.

క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, రోడ్డు ప్రమాద పరిహార కేసులు, చెక్ బౌన్స్, బ్యాంకు రికవరీ, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ వంటి కేసులను రాజీ మార్గంలో పరిష్కరించడం ద్వారా న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం పెరుగుతుందని తెలిపారు.

పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రతి కక్షిదారునికి లోక్ అదాలత్ ప్రయోజనాలు వివరించాలని, రాజీ సాధ్యమయ్యే ప్రతి కేసును లోక్ అదాలత్కు తరలించేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పడంలో లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు కార్తీక్ రెడ్డి, శ్రీలత, అశ్విని, డీఎస్పీ గిరిబాబు, కొత్తకోట సీఐ రాంబాబు, వనపర్తి సీఐ సుగంధరత్నం, జిల్లాలోని ఎస్సైలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి




## పగిడాల లక్ష్మి శ్రావణి టిఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్

కొల్లాపూర్, మే 06 (మనం న్యూస్): కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో బుధవారం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పగిడాల లక్ష్మి శ్రావణి విలేకరులతో మాట్లాడుతూ... పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధన కొరకై ఈనెల 8వ తేదీన చౌదరి గూడెం (లక్ష్మీదేవి పల్లి) రైతు వేదిక దగ్గర బహిరంగ సభ ను టిఆర్ఎస్ అధినాయకురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నామని ఇట్టి సభకు తెలంగాణ వాదులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆమె కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ పిలుపునిచ్చారు. అదేవిధంగా

తెలంగాణ లోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని గతం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారని కానీ కేంద్రం లో బిజెపి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆమె విమర్శించారు. అదేవిధంగా

తెలంగాణ లో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు అలాగే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించేందుకు టిఆర్ఎస్ రైతుల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన ఉద్యమిస్తుంది అని నవతెలంగాణ నిర్మాణము కొరకు టిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆమె అన్నారు.

అలాగే టి ఆర్ ఎస్ అంటే తెలంగాణ రాక్షస సేన అంటూ జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను లక్ష్మీ శ్రావణి తీవ్రంగా ఖండించారు.

కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ పై ఎన్ని అవార్కులు చవాకులు పేలినా టిఆర్ఎస్ అనేది తెలంగాణ రక్షణ సేన పార్టీ అని తెలంగాణ రక్షణ కొరకు తెలంగాణ అభివృద్ధి కొరకు తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కొరకు నిర్లక్ష్యాలు చేస్తున్న ప్రభుత్వాలతో టీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటుందని అని లక్ష్మి శ్రావణి అన్నారు.

ఈ సమావేశం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకురాలు లక్ష్మీ శ్రావణి తో పాటు ప్రశాంతి రుద్రమోని తదితరులు పాల్గొన్నారు.

